# బ్రిహ్మసత్యాం జగన్మిథ్యా

## 1

"శంకరభగవత్పాదుల పఠం యెందుకు పూజిస్తావు? తక్కిన దేవుళ్లున్నారు, దేవతలున్నారు? అనడిగింది, కామిని

తక్కినవాళ్ళు ఒట్టి దేవుళ్లే ఆదిశంకరులు గొప్పకవి. ఆశుకవిత గూడా చెప్పేవారు, ప్రజాకవి గూడావని నావుద్దేశం

నీకెట్లా తెలుసు

ఆది శంకరుల గురించి కట్టుకథలు నిజం వాటిలాగా తోస్తాయి. అందులో ఒకటి, ఒక రోజున, శంకరులు బిక్షకెళ్తే యేమీలభించలేదు. ఒకయింత అన్నం కబళం పడేసిలది బోలెలో. ఆదరువులేదు, మళ్లాతిరుగు తుండగా. యేయిల్లాలూ బైటికి రాలేదు. చివరికో గృహిణిబైటికొచ్చింది. శంకరుని చూసింది గానీ యేమీలేదని చింతించింది. చూసివస్తావుండు అనిలోపలికెళ్లి ఉసిరికకాయగా పెట్టిన వూరగాయ తెచ్చి వేసింది. దాంతో అన్నం తింటే చాలారుచిగా వుండి జిహ్వ లేచివచ్చింది. అప్పుడు శంకరులు ఉసిరకమీద ఆశువుగా కనకధారా స్తవం అల్లారు. వందేవందారు అని మొదలౌతుంది. అమ్మవారు మెచ్చి మెచ్చి బంగారువుసిరికాయలు కురిపించిందిట అంటే శంకరులకవిత్వతెలో అంతమహత్తువున్నదిని అర్థ. మానవులలో వుండే అజ్ఞానాన్ని గూడా, నొప్పికలక్కుండా లలితపదాలతో కవిత్వం అల్లి, యెత్తి చూపారు. అవగా కవితామతల్లిని అరాధించారని, భజగోవిందం అనే కవిత ప్రజలలోకివ్యాపించి నేటికీ నిలిచివున్నది. అలాగే ప్రజాకవి వేమన గూడా హాస్యంమిళాయించి వింతలూ విడూరాలూ, పత్యమూ, ప్రజల అజ్ఞానాన్ని ఆటవెలదీ తేటగీతాలతోగానం

చేశాడు, సిద్ధపురుషుని కనుగొని ఉపదేశం పొంది, జపించి ముక్తి పొందాలని, యేగుహలో యేసిద్ధుడున్నాడో అని దూరూతూ వెతకుతుండగా, ఒకగుహలో పులివుండి, ముక్తి మార్గమదియె ముందుగా జూపురా? అన్నాడు. అజ్ఞానం గూడా అపారమైన ఆనందమిచ్చిందా కవికి అని సుదీర్ఘమై జవాబిచ్చింది తార.

కవి అయినంత మాత్రాన పూజించాలా? అని అడిగాను.

కవియేగాదు శంకరులు వ్యాఖ్యాతగూడాను. విడమర్చి చెప్పేవారు.

యేమిటి విడమర్చి చెప్పారు?

బ్రహ్మ సత్యం జగన్మిధ్య అనేది నిరూపించారు సర్వం ఖల్విదం బ్రహ్మ అనేది విశదీకరించారు - మంచి వాగ్ధాటి, స్ఫురణావుండేవి, అందుకనే అనేకు సీతాచలం గెల్చుకొచ్చారు, వాటనాపటిమకు కవిత్వం జోడించేవారు. అందుకనిపూజిస్తాను. అని తెల్పింది తార.

బ్రహ్మసత్యం జగన్మిథ్య అనే దానిని నువ్వు విడమర్చి చెప్పగలనా, ఇంతస్పష్టంగా కనిపించే దానిని మిథ్య అని యెలా నిరూపించగలవు? అని అడిగింది కామిని.

"లేనిది వున్నట్లు కనపడటం విద్య

"వుంటేనే, అన్నది నవ్వుతూ.'

"నాదగ్గరుండు ఇంటిదగ్గరేమైనా మునిగిపోనున్నాదా?'

'మునగటంలేదు వుంటాను అన్నది కామిని.

## 2

కామినికి మంచి నిద్రబట్టింది నిశ్శబ్దనిశీథిలో, సుషుప్తి అవస్థలో సింహావలోకనం జరుగుతున్నది.

మంచివయస్సు వచ్చి అందంగా తయారై, కాలేజీకి వెళ్తూవుండేది కామిని. ప్రకృతి అంతా సుందరంగా కనబడేది మనుషులంతా మంచివాళ్ళలాగా దయగలవాళలాగా కనబడేవారు. అట్టి తరుణంలో ఒక సుందరుడు తారసిల్లి స్నేహశీలిగాతోచాడు. అతనుచెప్పే తీయనిమాటలకు తీయనిభావాలు కలిగాయి. దోస్తీకుదిరింది ఇంటి దాకా తోడు వచ్చేవాడు. క్రమంగా యింట్లో అందరితో చనువుగా స్నేహంగా వుండేవాడు

ముళ్ళబాటను చూసి పూలబాట అని భ్రమబడి దాని మీద నడిచింది కామిని అది ఒట్టి ఆకర్షణ అని తెలియదు. నిజం లాగాతోచింది

సరీగ్గా పెనల్సు వ్రాస్తుండగా సుందరుడు తనతో విదేశంరమ్మని బలవంతంచేశాడు. ఖర్చులు తనవేనుట.

యెలావస్తానూ పరీక్షలు కానియ్యొద్దూ? డిగ్రీతీసుకో వద్దా? మీతో ఫ్లర్ట్ చేస్తున్నంత మాత్రాన, మీరుచూపేయెర కాశించి చదువు గూడాపాడు చేసుకు నేంత బజారుమనిషిలాగా కనిపిస్తున్నానా? అన్నది కామిని అప్పుడే అంతరాత్మ చెప్పింది ముళ్ళబాటమీద నడుస్తున్నావు అని,

మంచితెలుగే, పెద్దమాటలేసి వాడావుగానీ కామినీ, మళ్లీ మళ్లీ ఛాన్సురాదని అడుగుతున్నాను పరీక్ష దేమున్నదీ?

వచ్చేయేడు వ్రాయచ్చు హెల్త్‌సర్టిపికేట్ తెస్తాను. కళ్లజబ్బు వచ్చిందని ఐస్పెషలిస్టుయిస్తాడు నాఫ్రెండే అన్నాడుసాదాగా.

నిజంగానే కళ్ళజబ్బు వచ్చినట్టున్నది నాకు వీడినిజ రూపం లీలగా కనబడుతున్నాది అని మనస్సులోనే అనుకున్నది, గుండెజాయి చేసుకుని సుందరునితో వెళ్ళలేదు వెళ్ళలేదని మనస్సు పెరపెరలాడితే కూకలేసింది కామిని.

నీఖర్మ వేనేం చేయనూ. నీకు అమెరికా చూసేయోగం లేదు అనిగేలి చేసి వెళ్లిపోయాడు సుందరుడు.

3

యెదురుగా నిల్చోబెట్టి సూర్యోదయ మయేవేళ, పెద్దగా అరుస్తూ, పళ్లు పటపట లాడిస్తూ, కళ్లురుముతూ. చేతులు జాడిస్తూ తల్లిచేసే గాంద్రింపులకి, పులిని చూడగానే మేక పిల్ల అరవటం మానేసినట్టు. చూస్తూనిలబడింది కామిని తన అరుపులే పులిని ఆకర్షించి తానెక్కడున్నదీ, కట్టివేయబడివున్నదని గూడా చెపుతాయని మేక పిల్లకి తెలియదు.

కొద్దిసేపటికే సూర్యుడు పైకివస్తూ యెర్రగా అవుతూ పెద్ద అవుతూ తీవ్రమౌతున్నాడు.

పరీక్షలు వ్రాసినట్టే డెలివరీ గూడా కానివ్వాల అదొక పరీక్షయితే, యిదొకపరీక్ష,

కామిని యెర్రని సూర్యునిచూస్తు, పైత్యపెండ తీవ్రతకు కడుపులో పైత్యానికి, ఆకలికి చెలు ఘడియలు పడి, కళ్లు తిరిగి పడిపోయింది. తలలో పెద్దధ్వని. కాలంగిరుగ్రనతిరుగుతున్నది. సినిమారీళ్లు తిరిగాయి అదిగతం.

యెవరికీ తెలియకుండా యిదంతా జరిగిందా? నేనొక్కతై నేయీ పరిస్థితికి కారకురాలినా? ఇంట్లో అందరినీ అలరించి కావల్సిన వన్నీ చెకచెకా చేసిపెడుతూ, కావాల్సిన వన్నీ కొని పెడ్తూ మైత్రినెరపాడే! పొరపాటు యెట్లాయెక్కడ జరిగింది? అనుకుంటుండగా అపస్మారకస్థితిలోకి జారుతుండగా అంతరాత్మ నవ్వుతూ వచ్చింది.

డబ్బు చేతబెట్టి కోలేదని పులి అవతారం యెత్తిందిలే నీతల్లి సంఘ భీతివల్లాగాదు, కాని పనిచేశావనీగాదు మనిషి అందుబాటులో లేడు? అంటూవీపుతిప్పి వెళ్ళింది.

తల్లిప్రేమగూడా మిథ్యేనా! స్మృతికోల్పోతున్న కామిని మౌనంగా అనుకున్నది.

4

మంచిజాబ్‌కొట్టాను కామినీ; యిల్లూ లైట్లూ వైద్యం ఫ్రీ వాతోరా. నేను అడగాలా? అని సు తా రం గా అన్నాడు సుందరుడు.

ఇక్కడ బాగానే వున్నా యేదో ఫేయిల్‌కాకుండా పాస్ మార్కులతో పాసు అయినాను. జాబ్ యెలాగో వచ్చింది. స్వంతమనుషున్నీ జాబ్‌నీ వదిలిరావటమెందుకూ? వీళ్ళతో నెగ్గుకురావటం అలవాటయింది యేదోనన్నిలా వుండనీయండి సంఘం నన్ను మెచ్చదు. పరిహారం చెల్లిస్తూనేవున్నా మీరు సుందరులుగదూ సహధర్మచారిణి తేలిగ్గా దొరుకుతుంది. నేను విశ్వాసంగానేవుంటా మళ్లా యింకోప్లాను వేయవద్దు అన్నది కామిని-

అడవిప నిషి, అన్నీ తెలియజెప్పాలా? వూహించలేదూ యెవరిని కదిలించినా ముక్కుతాళ్లు బిగించిలాగుతూ మెడ మీద కాడివేసి, బండిలాగమనే వాళ్లే. వాళ్లడబ్బుసేవ్ చేసుకుంటూ. నా చేత ఖర్చుచేయించే వాళ్లే. యేదో మంచి అమ్మాయి అని గ్రహించి రమ్మంటుంటె లోకువైనానా? చూడాలి పురుషుడనౌనా కాదా? అనుకుంటూ లేనిమీసాలు మానసికంగా మెలిస్తువెళ్లాడు సుందరుడు.

కాని కామిని ఆకర్షించినంత బలంగా మరే అమ్మాయీ ఆకర్షించలేకపోయింది. దీనిలో యేంచూశానూ అనుకుని బుర్ర ఉపయోగించి, మళ్లామైత్రి నెరపుతూ మంచితనం పైకితీసి వెచ్చిస్తుండగా మంచి అవకాశమే వచ్చింది కాలమహిమ అది ఒకసారి అనుకూలిస్తుండి. మరొకసారి ప్రతికూలిస్తుంది.

కామిని యింట్లో ఒకబంధువు జాబ్ వచ్చి కర్నాటక వెళ్లాడు ఒకఅప్పాబావా కొత్తయిల్లు కొనుక్కుని ఆయింట్లోకి మారారు మరొక అన్న దుబాయ్ వెళ్లాడు మరొక అప్పబదలీ అయి మరోజిల్లాకెళ్ళింది. తల్లిగారు యాత్రాటికెట్ సాయంతో ఆర్నెల్లు టూర్‌చేయాలని దేశంమీద వెళ్లారు ఇద్దరుబంధువులు తమపిల్లలకు సాయపడాలని వెళ్ళారు పనిమనిషి కాన్పుకష్టమని ముందేహాస్పటల్లో అడ్మిట్ అయింది.

సుందరుడు ఒకనెల ముందు రెజిగ్నేషన్ దాఖల్‌చేయించాడు, మూడునెలల యింటి అద్దెకట్టేశాడు. ఇంటామెకు తక్కాలు తీయించి చూపితెప్పించాడు పాతసామాను యిరుగుకి అమ్మేశాడు. తాళం చెవియింటామెకిచ్చి, వ్రాతపూర్వకంగా రాయిం

చుకుని, యిల్లు ఖాళీచేసిందనీ, మూడునెలల అద్దె చెల్లించిందనీచూపి, సాక్షిసంతకాలూ. లాయరు సంతకం పెట్టించాడు.

నవ్వుతూ తీయగా మాట్లాడుతూ కామిని నీపిల్లల్నీ బండిలో కూచోబెట్టి తోలించుకెళ్ళాడు సుందరుడు.

5

మాయను గెలిచినవారు లేరూ మరిమరి నీవుచూడూ అని అని పాటవిన్నది కామిని [మిధ్యను నిజమని నమ్మి ఆనందిస్తుండగా యిది మిధ్యేనని ఋజువుచేసేందుకా అన్నట్లు బంధువులొచ్చారు ఇచ్చకాలాడుతూ సుందరుని తమ యిచ్చవచ్చినట్లు వాడుకున్నారు. డబ్బూ లాగగలిగాడు వదిలించారు. కాని కలగాల్సినంత ఆనందం కలగలేదు. కామినికెంత ఓర్మివున్నదో చూడాలని ఒరిపిడి రాయివాడారు.

పిల్లలు పెళ్లికెదిగారే మీవల్లేనేకహస్యంగా, యెవరితో చెప్పకుండా, చెందకుండా సంప్రదించకుండా కానిచ్చుకుంటారా? సంబంధాలు యిప్పటినించే చూడరా?

యెట్లా కానిచ్చుకుంటారూ? అందరికీ సుందరయ్యగారంత మంచి వారందర్నూ? అంతతీయగా మాట్లాడటం యెవరికీరాగేమో! అన్నది కామిని.

పోనీ మేము చూసి పెట్టమా సంబంధాలూ?

యెట్లా చూస్తారూ? యేమిటి భరోసా? యెంతవ్వగలరో సూచించాలి. యేమీయివ్వరు లేదుగూడాను తన డబ్బుతాను స్వేచ్ఛగా వాడుకుంటారు దానకర్ణుడవచ్చు తనపెత్తల్లి వృద్ధు

రాలై, కొడుకులచే నిరాదరింపబడి వుండగా చూడాలని వెళ్లా
రుట ఆమెకి గుండెజబ్బువున్నదని ఆమెకే తెలియదుట

నాకేం కర్మలు చేయక్కర్లేదు, తగలేస్తే చాలు సుందరం
అన్నారుట అయ్యో యీవిడ పోయేట్టున్నదే యెటుపోయి
యెటువస్తుందోనని వెయ్యిరూపాయల నోట్లు కొంగునకట్టి
పారేసుకోకు కోకు పెద్దమ్మా! నీకోరిక తీరాలని కట్టాను మున
పబు మనవాడే చెప్పిపోతా నాకు సెలవు లేదు. లేకపోతే
నీదగ్గరేవుండే వాడిని. అని వోదార్చి ధైర్యం చెప్పివచ్చా
నని చింకిచాటంత మొహం చేసుకుని చెప్పారు నాతో. అలాగే
తన తమ్ముడి కొడుకు రైలు ప్రమాదంలో చిక్కుకుని, బతికి
బైటబడి వడిచి యిక్కడికిరాగలిగాడు. మీపెదనాన్నగారు
ఆఫీసర్గదూ. మేమెందుకివ్వాలీ? అని స్నేహితులుగాని
రైల్వేశాఖగానీ యేమీ అందించలేదుట. అంతాకోల్పోయి కట్టు
గుడ్డలతో వచ్చాడని, రెడిమేడ్ దుస్తులు కొని తొడిగించి
భోజనం చేయించి, యెనిమిది వందరూపాయలనోట్లు చేతబెట్టి
రైలెక్కించివచ్చారు. నాతో

యీనెలకెలాగో సరిపెట్టుకో. జీతం అందగానే సద్దుతా.
అని నన్ను సముదాయించారు. నాబిమెకి యెంమంత పెద్ద
ఉద్యోగమొస్తుంది? సేల్స్ మన్, లేకపోతే సరసధరల దుకా
ణంలో క్లర్కో. యేంపెనకేశానంటారూ? అదీ వేయనీయలేదు
పేదసంబంధం చూశారనుకోండి. పెళ్లిచేశానంటే వాళ్ల దర్జీ
నేనే పోషించాలి అని యెకసక్కెమాడిచేయాకు, ఇవన్నీ పెద్ద
యిబ్బందులు గావు అసలుయిబ్బంది, నాసంగతెత్తి మీఅమ్మా
యిలా చేసిందటగా? నువ్వూ అలాగే చేయి డబ్బు మిగులు

తుంది అని గేలి చేస్తారు దండిగా దుడ్డిస్తే యెమవరు అని తానూ నవ్వింది కామిని.

అన్నిటికీ వుడుక్కుంటావేం: మో మూ వ చ్చా మ నా: పోతాంలే అని యీానటిస్తూనే సెలవుండి వెళ్లారు.

అలాదండ యాత్రలు చేస్తూనే, ఒకదాయాది భువన మోహిని యెకసక్కెమాడి ది. చాలారోజులున్నావుగా పిల్లల్ని కన్నావు. వాళ్లు పెద్దవాళ్లైారు సుందరం వాళ్ళని హాస్టల్సులో వుంచుతాడులే. నువ్వింకదయచేయ్, నేనూకనాలి అనలునన్ను చేసుకుందావని అనుకుంటుండగా నువ్వందావు పైగా కంపు తెచ్చుకున్నావు కావాలనే పిల్సు వాడలేదేమో, సుందరం దయగలవాడు, మర్యాదస్తుడూ గనక నిన్ను తెచ్చి కాపాడాడు మాసంబంధమంతకు ముందుదే. నువ్వుచేరి చెడగొట్టావు. నాకే యెక్కువ హక్కున్నది అని పకాపక నవ్వుతున్న లజ్జలేకుండా.

అప్పుడు సుందరుడు ఆఫీసునించివచ్చి, హాలులో సోఫా లోకూచుని బూటులేసులు విప్పుతున్నాడు. ఈయెకసక్కెమూ విన్నాడు. కామినివెళ్ళి టీ బిస్కట్లూ తెచ్చి, ట్రేబల్లమీదుంచింది ఫాన్‌వేసింది, మొహమెత్తాడు కళ్లలోకి చూసింది కామిని యేమంటారు: అని అడుగుతున్నదనుకున్నాడు.

అందతానిజమే నువ్వు కొన్నాళ్లైటన్నావో నేను ఉద్యోగం యిప్పిస్తాగా నీకూ: దానిపిచ్చి వదిలిపోతుంది, నువ్వే కావాలని నాకనిపిస్తే నేనేవచ్చితీసుకోస్తా, అని టీ అందుకునాన్నాడు సుందరుడు అంతా మిధ్యేనా అ ని పి ం చి ం ది కామినికి

## 6

అలాంటి వ్యాస ఘట్టాలు దాటుతూ కామిని జీవించగలిగింది మావవత ఆమెని వదలలేదు, సుందరుని అనారోగ్యం అతన్ని వేధిస్తున్నప్పుడామె దగ్గరున్నది ఓర్పుచూపింది ఆహారం అందిస్తుండగా, జబ్బు స్వభావమో లేకమనిషి సహజగుణమో పైకితేలి కామిని సహనానిని రాపిడి కలుగుతుంది

కూచో ఆవళ్లెం అక్కడుంచు దొంగపాతివ్రత్యం వదిలేయ్! ఆస్తంతా నీపేర యెక్కిందా, యిపుడు నిన్నందరూ నెత్తి నెక్కించుకునేవారే ఇవుడునిన్నెవరూ అగౌరవంగా చూడరు నీపిల్లలు మేజర్లైతూనే ఉద్యోగాల్లోకెళ్ళారా? పెద్ద డిగ్రీలుకొట్టారా? కావాల్సినంత హోదా, జాబ్. సర్వీస్ వస్తు వాహనాలున్నాయి నాసంగతి నే చూసుకుంటాలే. మావాళ్ళు వృద్ధులైనారు కొన్నాళ్ళు నిన్ను తమవద్దకి పంపమని వ్రాశారు.

అందరికీ శాస్త్రీయంగా చేసినా, సుఖమూలేదు, గౌరవమూలేదు. సాయమూలేదు. కామినే ఉత్తమురాలు, యెన్ని అవమానాలు. యెన్ని ఒడిదుడుకులు వచ్చినా మానవత్త్వం వదలలేదు పెద్దలంటే భక్తిగౌరవమూ యేమిచేస్తే తింటారు? యెలా సంతోషపెట్టటం? అని చూస్తుంది.

అని నిత్యమూ నీకోసం యెదురుచూస్తూ వుంటారు.

ఒక్కకోడలు, ఒక్కమనమరాలు మనసుకి నచ్చిన మాట అనరు. ఇంతరుచి అయిన తిండిపెట్టటం యెరగరు. కోడళ్లందరిలోకీ కామినే మణిపూసమాంధాత. అని యెదురు

చూస్తూవుంటారు మీ అబ్బాయి పంపిన డబ్బున్నదిగా అది తీసికెళ్లి అక్కడవాడుకో. ముసలివారిని పిడించటు మామార్యద గాదు. అంటూన్నాడు సుందరుడు.

కామిని నిలువునా కంపించి పోయింది. అవతలివస్తువు కనపడే అద్దంలోంచి చూసినట్టు సుందరుని చూడగలిగింది.

లేనిది వున్నట్టు కనిపించట మంటే యిదే. పెళ్లివుండి చేసి పెడితే, గేలిచేయనూ యీసడించికొట్టినూ చేసినవారి దగ్గరకి వెళ్ళి వుండమంటున్నాడు యీసుందరుడు అదీనాడబ్బుతో వారిక్కవాల్సినవి అమర్ఛభక్తితో సేవ చేయాలిటమిధ్య అంటే యిదే మోహముడే మలినమైన అద్దాన్నితుడి చూడగలిగితే. వీడిని ఆవాడే అద్దన్ని తుదిచూడగలిగితే, వీడిని అనాడే అద్దలోంచి చూసినట్టుచూడటం చేతనైతే బావుండేది అనుకుని సత్యం గ్రహిస్తుండగా, కామినికి మాగా మెలకువ వచ్చింది. జగత్తుమిధ్య.

—(•)—